# ఉద్యోగ ప్రకటన

సంఖ్య.స్థాపితం/3/1104/2015 తేది.31 .07.2015.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో, వ్యవసాయ శాఖ నందు బహుళ ప్రయోజక విస్తరణాధికారులను [MPEOs] రిజర్వేషన్ సూత్రములను అనుసరించి నెలకు రూ.8,000/- గౌరవ భృతిపై తాత్కాలిక ప్రాతిపదికన 135 మందిని రెండవ మరియు చివరి విడతగా 2015 సంవత్సరంలో నియమించుటకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి.నెం.693, ఎ మరియు సి (అగ్రి.11) శాఖ, తే.16.12.2014ది మరియు వ్యవసాయ కమీషనరు మరియు సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారి తాఖీదు సంఖ్య.ఎ-5(1)10/2014, తేది.18.12.2014 మరియు తేది.13.06.2015 మరియు .07.2015 ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు :

1.వయస్సు : అభ్యర్థులు జనరల్ కేటగిరి క్రింద తే.01.07.2015ది నాటికి 18 సంవత్సరములు తగ్గకుండా మరియు 40 సంవత్సరాలు మించకుండా యుండవలెను. యస్.సి., యస్.టి. మరియు బి.సి. అభ్యర్థులకు గరిష్ట వయో పరిమితిలో 5 సంవత్సరాలు సడలింపు కలదు.

2. విద్యార్హతలు : ప్రాధాన్యతా క్రమము :

కేటగిరి - 1 : బి.యస్సి.(అగ్రి), బి.యస్సి.(ఉద్యానవనం), బి.యస్సి.(మెట్ట వ్యవసాయం)

కేటగిరి - 2 : వ్యవసాయంలో పాలిటెక్నిక్ డిప్లొమో, డిప్లొమో ఇన్ సీడ్ టెక్నాలజీ / సస్యరక్షణ / సేంద్రీయ సాగు [ANGRAU వారిచే గుర్తించబడినది]

కేటగిరి - 3 : డిప్లొమో ఇన్ హార్టికల్చర్

కేటగిరి - 4 : వృక్ష శాస్త్రము సబ్జెక్టు కలిగియుండిన పట్టభద్రులు.

3. నియామకపు పద్ధతి : 80 శాతము వారి విద్యార్హతలో సాధించిన మార్కులు ను ండి మరియు మిగతా 20 శాతము మార్కులు మౌఖిక పరీక్ష ద్వారా పరిగణలోనికి తీసుకొని ఎంపిక చేయబడును.

యం.పి.ఇ.ఓ. పోస్టులలోని ఖాళీలలో 80 శాతము స్థానిక అభ్యర్థులకు మరియు 20 శాతము స్థానికేతరులకు అనగా రాష్ట్రములో ఇతర జిల్లాలలోని అభ్యర్థులకు కూడా కేటాయింపబడును.

ధరఖాస్తు ఫారము వివరములు :

1. అభ్యర్థి పేరు 2. తండ్రి పేరు 3. పుట్టిన తేది 4. వయస్సు తేది.01.07.2015 నాటికి 5. కులం మరియు కేటగిరి 6. వికలాంగులు మరియు కేటగిరి 7. విద్యార్హత మరియు ఉత్తీర్ణత శాతము మార్కులు 8. స్వస్థలం (గ్రామము, మండలము మరియు జిల్లా) 9. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన వివరములు 10. ప్రస్తుత చిరునామా ఫోను నెంబరుతో సహా 11. శాశ్వత చిరునామా.

పైన వివరములన్నియు యదార్థమని అభ్యర్థి ధృవీకరించచూ, ఏవైనా తప్పులు ఉన్నచో నేనే బాధ్యత వహించగలననియు మరియు అట్టి తప్పిదములకు నియామక అధికారి తీసుకొనబోవు చర్యలకు బద్ధుడనై యుండెదనని తెలియజేసి కొనుచున్నాను అని వ్రాసి క్రింద కుడి వైపున సంతకం చేయవలెను.

అభ్యర్థి సంతకం

దరఖాస్తుదారు పాస్‌పోర్టు సైజు ఫోటో దరఖాస్తు ఫారం పైన కుడివైపున అంటించవలెను.

గజిటెడ్ అధికారిచే ధృవీకరించబడిన జెరాక్స్ కాపీలు, యస్.యస్.సి, విద్యార్హత, మార్కుల మెమోరాండం, కులం, స్టడీ సర్టిఫికేటు, వికలాంగులకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ డాక్టరు గారు ఇచ్చిన ధృవీకరణ పత్రము మొదలగునవి దరఖాస్తు ఫారంతో జతపరచవలెను. పూరింపబడిన దరఖాస్తులు సరిగా లేనియెడల అటువంటి వాటిని పరిగణలోనికి తీసుకొనబడదు అని తెలియజేయడమైనది.

పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు పత్రికా ప్రకటన వెలువడిన 10 దినములలోపు సంయుక్త వ్యవసాయ సంచాలకులు, మినీ బైపాస్ రోడ్డు, రామమూర్తి నగర్ నెల్లూరు-3 వారి కార్యాలయమునకు చేరవలయును. పోస్టల్ వారి జాప్యమునకు సంయుక్త వ్యవసాయ సంచాలకులు, నెల్లూరు వారు బాధ్యులు కారు.

పై నియామకములు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేటు వారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటీ ద్వారా జరుపబడును. పైన తెలుపబడిన నియామకమునకు సంబంధించిన ప్రకటన గురించి ఏవైనా మార్పులు చేర్పులు చేయుటకు మరియు ఎటువంటి నిర్ణయమునైనా తీసుకొనుటకు నియామకపు కమిటీకి అధికారము కలదు.

కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు,
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు.

# శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ నందు బహుళార్థక ప్రయోజన విస్తరణ అధికారుల నియామకము కొరకు దరఖాస్తు 2015-16

1. అభ్యర్థి పేరు :
2. తండ్రి పేరు :
3. స్త్రీ / పు :
4. పుట్టిన తేది :
(10వ తరగతి పత్రము ప్రకారము)

Photograph

5. 01.07.2015 నాటికి వయస్సు (సం./నెల/తేది) సం : నెల : తేది. :

6. కులము (కమ్యూనిటీ) (ఓ.సి. / బి.సి. (ఎ.బి.సి.డి. మరియు ఇ) / ఎస్.సి. / ఎస్.టి.

7. అంగ వైకల్యము కలిగిన వారు (కేటగిరి : OH/VH/HH )

| కేటగిరి : | % |
|---|---|
| | |

8. విద్యార్హత :

కేటగిరి-1 :
బి.యస్సి. (అగ్రికల్చర్) లేదా బి.యస్సి. (హార్టికల్చర్) లేదా బి.యస్సి. (డ్రై ల్యాండ్ అగ్రికల్చర్)
కేటగిరి-2 :
అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లేదా డిప్లొమో ఇన్ సీడ్ టెక్నాలజీ లేదా ప్లాంట్ ప్రొటెక్షన్ లేదా ఆర్గానిక్ ఫార్మింగ్(ఎ.యన్.జి.ఆర్.) చేత గుర్తించబడి యుండాలి.
కేటగిరి-3 :
డిప్లొమో ఇన్ హార్టికల్చర్
కేటగిరి-4 :
సైన్స్ గ్రాడ్యుయేట్ అయి ఉండాలి అందులో బాటనీ స్పెషలైజేషన్ కలిగి ఉండాలి. (బి.జెడ్.సి.)

| విద్యార్హత | పొందిన మార్కులు/ మొత్తము మార్కులు | మార్కుల శాతము (%) |
|---|---|---|
| | | |

9. చిరునామా
(D.No. / Street Name / Village / Mandal / District / Pin Code)

ప్రస్తుత చిరునామా | శాశ్వత చిరునామా

10. స్టడీ సర్టిఫికేట్
(4వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాల ధృవీకరణ పత్రములు)

11. స్వంత జిల్లా

ఒప్పంద ప్రాతిపదికపై బహుళార్థక ప్రయోజన విస్తరణ అధికారుల నియామకము కొరకు సమర్పించిన ధరఖాస్తులోని అన్నీ వివరములు నాకు తెలిసినంతవరకు నిజమని ప్రకటించుచున్నాను. ఒకవేళ అది నిజము కాదని తెలియవచ్చినచో ఈ నియామకము నుండి నన్ను అనర్హుడిగా ప్రకటించవలసినదిగా కోరడమైనది.

స్థలము :

తేది. :

అభ్యర్థి సంతకము

**జతపరచవలసిన ధృవీకరణ పత్రములు (Gazetted Attestation) :**

1. పుట్టిన తేది. (10వ తరగతి పత్రము ప్రకారము)
2. విద్యార్హతల సర్టిఫికేట్లు, మార్కుల జాబితా (Consolidate Marks List)
3. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాల ధృవీకరణ పత్రములు
4. వికలాంగుల ధృవీకరణ పత్రము.
5. కుల ధృవీకరణ పత్రము

వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం
11 AUG 2015
నెల్లూరు.

ఆంధ్రప్రభ

తేది 11-08-2015

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు

**ఉద్యోగ ప్రకటన**

సంఖ్య స్థాపితం /3/1104/2015

తేది:31.07.2015

అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో, వ్యవసాయశాఖ నందు బహుళ ప్రయోజన విస్తరణాధికారులను (MPEOల) రిజర్వేషన్ సూత్రములను అనుసరించి నెలకు రూ.8,000/- గౌరవ భృతిపై తాత్కాలిక ప్రాతిపదికన 135 మందిని రెండవ మరియు చివరి విడతగా 2015 సంవత్సరంలో నియమించుటకు గాను అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు: వయస్సు, విద్యార్హతలు, నియామకపు పద్ధతి, దరఖాస్తు ఫారము వివరములు మరియు ఇతర వివరముల కొరకు సంయుక్త వ్యవసాయ సంచాలకులు, మినీ బైపాస్ రోడ్డు, రామమూర్తి నగర్, నెల్లూరు-3 వారి కార్యాలయములో సంప్రదించగలరు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు పత్రికా ప్రకటన వెలువడిన 10 దినములలోపు ఈ కార్యాలయమునకు చేరవలయును. పోస్టల్ వారి జాప్యమునకు సంయుక్త వ్యవసాయ సంచాలకులు, నెల్లూరు వారు బాధ్యులు కారు. పై నియామకములు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేటు వారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటీ ద్వారా జరుపబడును. పైన తెలుపబడిన నియామకమునకు సంబంధించిన ప్రకటన గురించి ఏవైనా మార్పులు చేర్పులు చేయుటకు మరియు ఎటువంటి నిర్ణయమునైనా తీసుకొనుటకు నియామకపు కమిటీకి అధికారము కలదు.

సం/- కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

Ro.No.1215/CL/Advt/1/1/2015-16, Dt: 10.08.2015